మనం
మెదక్ సంగారెడ్డి సిద్ధిపేట
శనివారం । 20 । జూన్। 2026 పేజీలు: 9



## నీట్ (యూజీ)-2026 పరీక్ష నిర్వహణకు

# అన్ని ఏర్పాట్లు పూర్తి

**అభ్యర్థులు మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలి**

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**

2

సంగారెడ్డి, జూన్ 19 మనం న్యూస్ ప్రతినిధి :-- జిల్లాలో ఈ నెల 21న (ఆదివారం) మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.15 గంటల వరకు నిర్వహించనున్న నీట్ (యూజీ)-2026 పరీక్షను పారదర్శకంగా, ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు. జిల్లా పరిధిలో ఏర్పాటు చేసిన 9 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 2,924 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని ఆయన వెల్లడించారు. పరీక్షా నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు.



## శ్రీ సాయి నగర్ కాలనీ సమస్యల

# పరిష్కారానికి కృషి

- ఎస్.వీ.ఎస్.బి అపార్ట్మెంట్ లో సొంత నిధులతో బోరు, స్వాగత తోరణం

- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి

2

*రామచంద్రపురం డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగర్ కాలనీ, ఎస్.వీ.ఎస్.బి అవతార్ అపార్ట్మెంట్ వాసుల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం సాయంత్రం మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో కలిసి కాలనీలలో పర్యటించారు.*

# గ్రామాభివృద్ధికి సంపూర్ణంగా సహకరిస్తా!





**ఎమ్మెల్యే కోనింటి మాణిక్ రావు**

**హోతి(బి) గ్రామ సిసి రోడ్డు, అండరు డ్రైనేజీ నిర్మాణపు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కేఎంఆర్**

3



# నీట్ (యూజీ)-2026 పరీక్ష నిర్వహణకు అన్ని ఏర్పాట్లు పూర్తి

**అభ్యర్థులు మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలి**

**జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్**



సంగారెడ్డి, జూన్ 19 మనం న్యూస్ ప్రతినిధి :-- జిల్లాలో ఈ నెల 21న (ఆదివారం) మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.15 గంటల వరకు నిర్వహించనున్న నీట్ (యూజీ)-2026 పరీక్షను పారదర్శకంగా, ప్రశాంతంగా, సజావుగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ తెలిపారు.

జిల్లా పరిధిలో ఏర్పాటు చేసిన 9 పరీక్షా కేంద్రాల్లో మొత్తం 2,924 మంది అభ్యర్థులు పరీక్షకు హాజరుకానున్నారని ఆయన వెల్లడించారు. పరీక్షా నిర్వహణలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా పరీక్షకు హాజరయ్యే అభ్యర్థులు నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ (ఎన్టిఏ) జారీ చేసిన మార్గదర్శకాలను తప్పనిసరిగా పాటించాలని కలెక్టర్ సూచించారు.

**అభ్యర్థులు వెంట తీసుకురావాల్సినవి:**

ఎన్టిఏ వెబ్సైట్ నుంచి డౌన్లోడ్ చేసుకున్న అడ్మిట్ కార్డు ఆధార్ కార్డు / పాన్ కార్డు / పాస్పోర్ట్ / స్టూడెంట్ ఐడీ వంటి ఒరిజినల్ ఫోటో గుర్తింపు కార్డు, రెండు పాస్పోర్ట్ సైజ్ ఫోటోలు, ఒక పోస్ట్కార్డ్ సైజ్ ఫోటో, పారదర్శక (ట్రాన్స్పరెంట్) నీటి బాటిల్ మాత్రమే

**పాటించాల్సిన సూచనలు:**

అడ్మిట్ కార్డులో పేర్కొన్న గేట్ క్లోజింగ్ సమయం (మధ్యాహ్నం 1.30 గంటలు) కంటే ముందుగానే పరీక్షా కేంద్రానికి చేరుకోవాలి. ఇన్విజిలేటర్ సమక్షంలో ఓఎంఆర్ షీట్, హాజరు పట్టికపై సంతకాలు చేయాలి. పరీక్షా కేంద్రంలో ఎన్టిఏ అందించే బ్లాక్ బాల్ పాయింట్ పెన్ మాత్రమే ఉపయోగించాలి

**నిషేధిత వస్తువులు:**

స్వంత పెన్నులు, పెన్సిళ్లు, రబ్బర్లు తీసుకురావద్దు ఓఎంఆర్ షీట్ పై అనవసర గుర్తులు చేయరాదు

అభ్యర్థులు పరీక్షా కేంద్రానికి రుమాలు, మొబైల్ ఫోన్, ఏ రకమైన గడియారం , బెల్ట్, ఆభరణాలు (ఉంగరాలు, గొలుసులు, చెవిపోగులు మొదలైనవి), ఎలక్ట్రానిక్ లేదా కమ్యూనికేషన్ పరికరాలు, పెన్సిల్, రబ్బరు, షార్పనర్, కరెక్షన్ ఫ్లూయిడ్ వంటి వస్తువులను తీసుకురావద్దు.

పై పేర్కొన్న వస్తువులలో ఏదైనా అభ్యర్థి వద్ద ఉన్నట్లు గుర్తిస్తే, అతడిని/ఆమెను పరీక్షా కేంద్రంలోకి అనుమతించరు.

పరీక్షా గదిలో మొబైల్ ఫోన్ లేదా ఇతర నిషేధిత వస్తువులు కలిగి ఉన్నట్లు తేలితే, అది తీవ్రమైన నిబంధనల ఉల్లంఘనగా పరిగణించబడుతుంది. అలాంటి సందర్భంలో అభ్యర్థి అభ్యర్థిత్వం రద్దు చేయబడటంతో పాటు, భవిష్యత్తులో నిర్వహించే పరీక్షలకు కూడా అనర్హుడిగా ప్రకటించబడతారుఅభ్యర్థులు తమ పరీక్షా కేంద్రం చిరునామాను ముందుగానే ధృవీకరించుకుని, పరీక్షా రోజున సమయానికి కేంద్రానికి చేరుకునేలా తగిన ఏర్పాట్లు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

నీట్ (యూజీ)-2026 పరీక్షను విజయవంతంగా నిర్వహించేందుకు తల్లిదండ్రులు, అభ్యర్థులు పూర్తి సహకారం అందించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ కోరారు.

---

# శ్రీ సాయి నగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి కృషి

**- ఎస్.వీ.ఎస్.బి అపార్ట్మెంట్ లో సొంత నిధులతో బోరు, స్వాగత తోరణం**

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**



పటాన్ చెరు, జూన్ 19(మనం న్యూస్): రామచంద్రపురం డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగర్ కాలనీ, ఎస్.వీ.ఎస్.బి అవతార్ అపార్ట్మెంట్ వాసుల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందిస్తున్నామని పటాన్ చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు.

శుక్రవారం సాయంత్రం మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ శాఖల అధికారులతో కలిసి కాలనీలలో పర్యటించారు. ఈ సందర్భంగా ఎస్వీఎస్బీ అవతార్ అపార్ట్మెంట్ వాసులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జీఎంఆర్ మాట్లాడుతూ..అపార్ట్మెంట్ వాసుల విజ్ఞప్తి మేరకు 24 గంటల్లోగా నూతన బోర్వెల్ వేయించడంతో పాటు స్వాగతం తోరణం నిర్మిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం శ్రీ సాయి నగర్ కాలనీ వాసులతో మాట్లాడుతూ.. ప్రజల సౌకర్యార్థం సొసైటీ కార్యాలయ భవనం, ఓపెన్ జిమ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. జాతీయ రహదారి నుండి కాలనీ లోపలికి వెళ్లేందుకు ర్యాంపులతో పాటు బెల్ మౌత్ రోడ్లు ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచించారు. బస్ డిపో రోడ్డుతో పాటు కాలనీల అంతర్గత రోడ్ల మరమ్మతుకు నిధులు కేటాయిస్తామని తెలిపారు. రాబోయే రోజుల్లోనూ కాలనీ అభివృద్ధికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ అంజయ్య, ఈఈ సురేష్, డిఈలు వెంకటరమణ, శివకుమార్, నాగరాజు, సీనియర్ నాయకులు పరమేష్, ఐలేష్, కుమార్ గౌడ్, రాజు, కాలనీల అధ్యక్షులు లక్ష్మణ్ యాదవ్, రవి కిరణ్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.




## భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం..

**- ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

పటాన్ చెరు నియోజకవర్గ పరిధిలోని భవన నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉన్నామని ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. శుక్రవారం తెల్లాపూర్ లో ఏర్పాటు చేసిన తెలంగాణ రాష్ట్ర భవన మరియు ఇతర నిర్మాణ రంగాల కార్మికుల సంఘం తెల్లాపూర్ కార్యాలయాన్ని ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పటాన్ చెరు నియోజకవర్గంలో రియల్ ఎస్టేట్ రంగం వేగంగా అభివృద్ధి చెందుతుందని.. ఈ నేపథ్యంలో భవన నిర్మాణ రంగ కార్మికుల పాత్ర అత్యంత కీలకమని తెలిపారు. భవన నిర్మాణ కార్మికుల సంఘం కోసం అతి త్వరలో స్థలం కేటాయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తెల్లాపూర్ మాజీ సర్పంచ్ సోమిరెడ్డి, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ రాములు గౌడ్, సీనియర్ నాయకులు మల్లారెడ్డి, శ్రీశైలం, దయాకర్, శ్రీ పాల్ రెడ్డి, నాగరాజు, సాగర్, హర్ష, ఇంద్రారెడ్డి, సంఘం అధ్యక్షులు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ టియు తోనే పెన్నార్ కార్మికులకు బంగారు భవిష్యత్తు

**- కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికల్లో గంట గుర్తుపై ఓటు వేయండి.**


**- బిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్ పిలుపు**

పటాన్ చెరు, జూన్ 19(మనం న్యూస్) : ఈ నెల 20వ తేదీన బండలగూడ పెన్నార్ పరిశ్రమలో జరగనున్న కార్మిక సంఘం గుర్తింపు ఎన్నికలలో బిఆర్టియు కార్మిక సంఘాన్ని బలపరిచి గంట గుర్తుపై ఓటు వేసి కార్మికులు తమ బంగారు భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని బిఆర్టియు రాష్ట్ర అధ్యక్షులు రాంబాబు యాదవ్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డిలు విజ్ఞప్తి చేశారు. శుక్రవారం మధ్యాహ్నం బిఆర్టియు రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీపీ యాదగిరి అధ్యక్షతన పరిశ్రమ వద్ద గేట్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి వారు మాట్లాడుతూ.. గత రెండు పర్యాయాలు బిఆర్టియు పై నమ్మకంతో ఘన విజయం అందించారని.. ఇందుకు అనుగుణంగా కార్మికులకు ఇచ్చిన ప్రతి హామీని నెరవేర్చామని గుర్తు చేశారు. పటాన్ చెరు శాసనసభ్యులు, కార్మిక నాయకులు గూడెం మహిపాల్ రెడ్డి సహాయ సహకారాలతో ప్రతి కార్మికుడికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందిస్తామని తెలిపారు. ప్రధానంగా అందరికీ ఆమోదయోగ్యంగా వేతన సవరణ, ప్రమోషన్ పాలసీ, రిటైర్మెంట్ వయసు పెంపు, హౌసింగ్ సొసైటీ ఏర్పాటు, హెల్త్ ఇన్సూరెన్స్ పరిమితి పెంపు, తదితర హామీలను సాధిస్తామని తెలిపారు. ప్రతి కార్మికుడు ఓటు హక్కును వినియోగించుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కార్మిక సంఘం నాయకులు లక్ష్మారెడ్డి, వెంకట్ రావు, రామ్మోహన్ రావు, పెంటయ్య, జానకిరామ్, వెంకటేశ్వర్లు, బివి రావు, సోమేష్, కార్మికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.



# గ్రామాభివృద్ధికి సంపూర్ణంగా సహకరిస్తా!





**ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు**

**హోతి(బి) గ్రామ సిసి రోడ్డు, అండరు డ్రైనేజీ నిర్మాణపు పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే కేఎంఆర్**







జహీరాబాద్ జూన్ 19 మనం న్యూస్: హోతి (బి) గ్రామాభివృద్ధికి సంపూర్ణంగా సహకరిస్తామని జహీరాబాద్ ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు భరోసానిచ్చారు. గ్రామాభివృద్ధికి కావలసిన నిధులు మంజూరు చేయించడానికి తాము సహకరిస్తామని, గ్రామంలో నెలకొన్న ప్రధాన సమస్యల సాధనకు తమ వంతు సహకారం ఉంటుందని ఆయన చెప్పారు. శుక్రవారంనాడు జహీరాబాద్ మండలం హోతి (బి) గ్రామంలో ఆ గ్రామ సర్పంచి మశ్చందర్ ఆహ్వానం మేరకు జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణతో కలిసి మొత్తం ఇరవై లక్షల రూపాయలతో (గ్రామ పంచాయితీ నిధులు 10 లక్షల రూపాయలు, ఎంజీఎన్ ఆర్ఈజీఎస్ పథకం కింద మంజూరైన 10 లక్షలు కలిపి మొత్తం ఇరవై లక్షల రూపాయలతో) నిర్మిస్తున్న సీసీ రోడ్డు, అండరు డ్రైనేజీ నిర్మాణపు పనులకు శంకుస్థాపన చేసిన నంతరం గ్రామస్తులకు మొక్కలను పంపిణి చేసిన పిదప ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే కొనింటి మాణిక్ రావు మాట్లా డుతూ గ్రామంలోని వార్డులో అంతర్గత మురుగునీటి పారుదల వ్యవస్థను మెరుగుపరచడమే లక్ష్యంగా ఈ పనులు చేపడుతు న్నామని తెలిపారు. వర్షాకాలంలో ప్రజలు పడే ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని, నాణ్యతా ప్రమాణాలతో, నిర్దేశిత గడువులోగా ఈ పనులను పూర్తి చేయాలని అధికారులు, సంబంధిత కాంట్రాక్టరులను ఆదేశించారు. నిధుల కొరత లేకుండా నియోజకవర్గంతో పాటు గ్రామాభివృద్ధికి నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరు తమ, తమ ఖీళీ స్థలాల్లో మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో జహీరాబాద్ ఆత్మ కమిటీ మాజీ ఛైర్మన్ జి విజయ్ కుమార్, ఝరాసంగం మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు వెంకటేశం, సర్పంచులు రాజు సత్వార్ , చస్మొద్దీన్ శేఖపూర్ ,మోహన్ రాథోడ్ శేఖపూర్ తాండ శ్రీనివాస్ బూచినెల్లి , అరుణ్ కుమార్ కొత్తూరు ,వెంకట్ గోవింద్ పూర్ , భీం రావ్ హుగ్గెల్లి తాండ , మాజీ సర్పంచులు చిన్నారెడ్డి ,అమీత్ కుమార్ , రాజు , బిఆర్ఎస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పర్వేజ్ పటేల్ హోతి (బి) , సయీద్ సత్వార్ ,వీర్ శెట్టి గోవింద్ పూర్, పార్టీ నాయకులు శ్రీకాంత్, ఉప సర్పంచి విష్ణు, వార్డు సభ్యులు రాజు, రాచప్ప, చింటు, మొహ మ్మద్ జియాపటేల్, పారమ్మ, రాజేందర్, బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు మహమూద్ సాబ్, మొహసిన్, డి రాజు, ఖమర్, అనిల్, ఇమ్మాన్యుయేల్, అశోక్, బాబర్ సాబ్, ఆమేర్, ఇర్ఫాన్, దిలీప్, సంగయ్య, జలీల్, రబ్బానీ, మహబూబ్, బంటి, దేవదాస్, కోరే ప్రభు, బి నర్సిములు, గ్రామ వార్డు మెంబర్లు,ప్రజలు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సాయి నగర్ కాలనీ సమస్యల పరిష్కారానికి

# సంపూర్ణ సహకారం అందిస్తా

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**

పటాన్చెరు, జూన్ 19: రామచంద్రాపురం డివిజన్ పరిధిలోని శ్రీ సాయి నగర్ కాలనీ వాసుల సమస్యల పరిష్కారానికి సంపూర్ణ సహకారం అందిస్తానని పటాన్చెరు ఎమ్మెల్యే శ్రీ గూడెం మహిపాల్ రెడ్డి హామీ ఇచ్చారు.

శుక్రవారం సాయంత్రం వివిధ శాఖల అధికారులతో కలిసి కాలనీలో పర్యటించిన ఎమ్మెల్యే, కాలనీ అధ్యక్షుడు తాళ్ళ రవి కిరణ్ గౌడ్, ఇతర కార్యవర్గ సభ్యులు మరియు కాలనీ వాసులతో సమావేశమై సమస్యలను తెలుసుకున్నారు.

ఈ సందర్భంగా కాలనీ అభివృద్ధికి సంబంధించి పలు ముఖ్య నిర్ణయాలు ప్రకటించారు.

**ప్రధాన హామీలు**

1. శ్రీ సాయి నగర్ కాలనీకి సొసైటీ కార్యాలయ భవనం నిర్మాణం.
2. ప్రభుత్వ భూమిలో ఓపెన్ జిమ్ ఏర్పాటు.
3. జాతీయ రహదారి నుంచి కాలనీలోకి సులభ రాకపోకల కోసం ర్యాంపులు, బెల్మోత్ రోడ్ల నిర్మాణం.
4. విద్యుత్, తాగునీరు, డ్రైనేజీ సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు.
5. అవసరమైన కొత్త అభివృద్ధి పనులకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులకు సూచనలు.
6. బస్ డిపో రోడ్డు విస్తరణకు నిధుల కేటాయింపు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, రాబోయే రోజుల్లో కూడా కాలనీ అభివృద్ధికి తన పూర్తి మద్దతు కొనసాగుతుందని తెలిపారు.

ఈ కార్యక్రమంలో కాలనీ కాలనీ అధ్యక్షులు తాళ్ళ రవి కిరణ్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి ఐ. సత్యనారాయణ, మాజీ అధ్యక్షుడు లక్ష్మణ్, కోశాధికారి పండరి, ఉపాధ్యక్షులు అప్పల భాస్కర్, గోపాల్ రెడ్డి, నారాయణ, శ్రీకాంత్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు కొప్పుల శ్రీనివాస్, ఆర్. సత్యనారాయణ, సత్యనారాయణ గౌడ్, జాఫర్, మల్లేష్ యాదవ్, కార్పొరేటర్ అంజయ్య, ఈఈ సురేష్, డీఈలు వెంకటరమణ, శివకుమార్, నాగరాజు, సీనియర్ నాయకులు పరమేష్, ఐలేష్, కుమార్ గౌడ్, రాజు తదితరులు పాల్గొన్నారు.



# మండల కేంద్రంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు



నంగునూరు, జూన్ 19 మనం న్యూస్ :- సిద్ధిపేట జిల్లా నంగునూరు మండల కేంద్రంలో శుక్రవారం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాహుల్ గాంధీ 56వ పుట్టిన రోజును పురస్కరించుకుని నంగునూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ (ఏఎంసీ) వైస్ ఛైర్మన్ సాదుల పవన్ కుమార్, నంగునూరు మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు ఎండి ఇమ్రాన్ ఆధ్వర్యంలో నాయకులు, కార్యకర్తలు కేక్ కట్ చేసి సంబరాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా సాదుల పవన్ కుమార్, ఎం.డి.ఇమ్రాన్ మాట్లాడుతూ దేశ సమగ్రత, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం రాహుల్ గాంధీ అలుపెరగని పోరాటం చేస్తున్నారని చెప్పారు. దేశంలో అణగారిన వర్గాలపై దాడులను నిరసిస్తూ, బాధితులకు అండగా ఉంటున్నారని పేర్కొన్నారు. బడుగు బలహీన వర్గాలకు అండగా పార్లమెంట్ లో గళం విప్పుతున్నారని తెలిపారు. రానున్న లోక్ సభ ఎన్నికలలో రాహుల్ గాంధీ ప్రధాని అవుతారని చెప్పారు. ఆ దిశగా ప్రతీ కాంగ్రెస్ కార్యకర్త ఒక సైనికునిగా పని చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ డైరెక్టర్లు గొట్టం రంగారెడ్డి, బానోతు జీవన్ నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు పదిరే శ్యామ్ రెడ్డి, కరెడ్ల వెంకట్ రెడ్డి, గడ్డం కరుణాకర్ రెడ్డి, బోజు రాములు, శివ, రాజు, అభినవ్, తదితరులు పాల్గొన్నారు.

# ఈకెవైసి జూన్30 లోపు పూర్తి చేసుకోవాలి

**ఇండియన్ గ్యాస్ ప్రొప్రైటర్ యండి మొయిజోద్దీన్**



మనం న్యూస్ రేగోడ్ జూన్ 18:- వంటగ్యాస్ కనెక్షన్స్ లకు సంబంధించి ఈకెవైసి లను ఈ నెల 30 తారీకు లోపు వినియోగదారులు పూర్తి చేసుకోవాలని ఇండియన్ గ్యాస్ ప్రొప్రైటర్ యండి మొయిజోద్దీన్ తెలిపారు. వంటగ్యాస్ వినియోగదారులకు కేంద్ర ప్రభుత్వం కీలక ఆదేశాలు జారీ చేయడంతో ఉజ్వల పథకం లబ్ధిదారులతో పాటు సబ్సిడీ పొందుతున్న సాధారణ గ్యాస్ వినియోగదారులు కూడా ఈ నెలాఖరులోగా తమ బయోమెట్రిక్ ప్రక్రియను పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఈ గడువులోగా బయోమెట్రిక్ పూర్తి చేయని వా ఖాతాల్లో సబ్సిడీ జమ కాకుండా నిలిపివేయనున్నారు. వినియోగదారులు నేరుగా ఆఫీస్ దగ్గర వచ్చి ఈకెవైసి చేసుకోవాలని లేదా వారు దూర ప్రాంతాలల్లో ఉంటే ఇండియన్ ఆయిల్ వన్ అప్లికేషన్ వారి ఫోన్ లోనే ఇన్స్టాల్ చేసుకొని ఈకెవైసి పూర్తి చేసుకోవాలని తెలిపారు. లేనిచో రాబోయే రోజులలో గ్యాస్ బుకింగ్ బ్లాక్ అవుతుందని తెలిపారు. ఈకెవైసి చేసుకోవడం వలన అక్రమ గ్యాస్ కనెక్షన్ అడ్డుకట్ట వేయడంతో పాటు, రాయితీ దుర్వినియోగం కాకుండా చేసేందుకు ప్రభుత్వం ఈ పక్రియ ప్రవేశ పెట్టిందని తెలిపారు.

# ప్రజా ఉద్యమాల బలోపేతమే సిపిఐ పార్టీ లక్ష్యం...

**దేశ ప్రజలను నమ్మించి గొంతు కోస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ**

**దేశ ప్రజల సొమ్మును కార్పొరేట్ శక్తులకు దోచిపెడుతున్న బిజెపి సర్కార్**

**ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు**

**బలమైన విప్లవ పార్టీ నిర్మాణం లక్ష్యంగా ముందుకెళ్తున్న సిపిఐ**

**నిరంతర పోరాటాలతోనే ప్రజా సమస్యల పరిష్కారం సాధ్యం**

**సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ**



గజ్వేల్ జూన్ 19 మనం న్యూస్.ప్రజా ఉద్యమాల బలోపేతమే సిపిఐ పార్టీ లక్ష్యం అని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోడీ దేశ ప్రజల సొమ్మును ఆధాని, అంబానీలకు కట్టబెడుతూ ప్రజలను నమ్మించి గొంతు కోస్తుండగా, ప్రజా ఉద్యమాలతో మోడీకి గుణపాఠం చెబుతామని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ స్పష్టం చేశారు. శుక్రవారం గజ్వేల్లో భారత కమ్యూనిస్టు పార్టీ (సీపీఐ) ఆధ్వర్యంలో సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాల కౌన్సిల్ సభ్యుల రాజకీయ శిక్షణ శిబిరా ప్రారంభమైంది. ఈ సందర్భంగా సీపీఐ ఉమ్మడి మెదక్ జిల్లా మాజీ కార్యదర్శి బట్టు దయానంద రెడ్డి సిపిఐ పార్టీ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం పార్టీ సీనియర్ నాయకులు వీర్ల ప్రకాష్ రాజకీయ శిక్షణ తరగతులను ప్రారంభించారు.

ఈ శిక్షణ తరగతులకు ముఖ్య అతిథిగా హాజరైన సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యురాలు పశ్య పద్మ ప్రారంభోపన్యాసం చేస్తూ కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ అధికారం చేపట్టాక కార్పొరేట్ శక్తుల చేతుల్లోకి దేశ సంపదను దోచిపెడుతున్నట్లు విమర్శించారు. పేదలు ఆర్థికంగా క్షణిస్తూ దుర్భర జీవితం గడుపుతుండగా, నిత్యావసర ధరలు పెంచి ప్రజలపై పెను భారం మోపుతూ ఇబ్బందులకు గురి చేస్తున్నట్లు తెలిపారు. దేశంలో పెరుగుతున్న ఆర్థిక, సామాజిక అసమానతలు, ప్రజలపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ప్రజావ్యతిరేక విధానాల ప్రభావం రోజురోజుకు తీవ్రతరమవుతోందని ఎద్దేవా చేశారు. ప్రస్తుత పరిస్థితుల్లో కార్మికులు, రైతులు, యువత, మహిళలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి బలమైన విప్లవ పార్టీ అవసరమని పేర్కొన్నారు.

పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు క్రమశిక్షణతో కూడిన పార్టీ నిర్మాణంతో పాటు ప్రజా సంఘాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉందని ఆమె అన్నారు. గ్రామ, మండల, జిల్లా స్థాయిలలో పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేస్తూ ప్రజా సమస్యలపై నిరంతర పోరాటాలు నిర్వహించాలని పిలుపు నిచ్చారు. రాజకీయ అవగాహన, సిద్ధాంతపరమైన దృక్పథం, ప్రజా ఉద్యమాల అనుభవం కలిగిన నాయకత్వాన్ని తీర్చిదిద్దడంలో ఇటువంటి శిక్షణ తరగతులు కీలక పాత్ర పోషిస్తాయని స్పష్టం చేశారు. శిక్షణ శిబిరాల్లో పార్టీ చరిత్ర, మార్క్సిస్టు భావజాలం, భారత కమ్యూనిస్టు ఉద్యమం, సమకాలీన రాజకీయ పరిస్థితులు, ప్రజా ఉద్యమాల నిర్మాణం, పార్టీ విస్తరణ, సభ్యత్వ అభివృద్ధి, ప్రజా సమస్యలపై పోరాటాల నిర్వహణ వంటి అంశాలపై సవివరంగా చర్చలు జరుగనున్నట్లు తెలిపారు. సీపీఐ సీనియర్ నాయకులు వీర్ల ప్రకాష్ రావు మాట్లాడుతూ నరేంద్ర మోడీ మూడవ సారి అధికారంలోకి వచ్చాక దేశంలో ప్రజాస్వామ్య బద్ధంగా ఎన్నికైన పార్లమెంట్ సభ్యులను మార్కెట్లో అంగడి సరుకుల్లా మార్చి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతిపక్షాలు అధికారంలో ఉన్న రాష్ట్రాల్లో ఈడీ, సీబీఐ, దర్యాప్తు సంస్థలతో బెదిరింపులకు గురిచేస్తు బిజేపీ పార్టీకి అనుకూలంగా మార్చుకుంటున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. రానున్న రోజుల్లో ఎస్ఐఆర్ పేరుతో బీజేపీ వ్యతిరేక ఓట్లను తొలగించే కుట్రకు తెరలేపినట్లు మండిపడ్డారు. బీజేపీ విధానాలకు వ్యతిరేకంగా ప్రజలు తిరగబడాలని ఆయన పిలుపు నిచ్చారు.

ఈ కార్యక్రమంలో సీపీఐ సిద్దిపేట జిల్లా కార్యదర్శి మంద పవన్, మెదక్ జిల్లా కార్యదర్శి ఖాలీక్, సంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి రెహ్మాన్, ఆనంద్, సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు కొమ్ముల భాస్కర్, సీపీఐ నాయకులు యెడల వనేశ్, జేరిపోతుల జనార్థన్, పిల్లి రజిని, స్వర్గం రాజేశం, శివలింగు కృష్ణ, గజాభీమకర్ బన్సీలాల్, నర్సింహారెడ్డి, బోనగిరి రుపేష్, సంగెం మధు, రామగళ్ల నరేష్, ఆది రంగారెడ్డి, బొజ్జపురి రాజు, ముంజ గోపి, కర్ణాల చంద్రం, వెంకట రాములు, అశోక్, నర్సింహులు, రాజగౌడ్, మహేష్, శ్రవణ్ మహిళ సమాఖ్య నాయకులు లక్ష్మీ, పద్మ, సిద్దిపేట, మెదక్, సంగారెడ్డి జిల్లాలకు చెందిన సీపీఐ కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు. ఈ రాజకీయ శిక్షణ శిబిరాలు పార్టీ బలోపేతానికి, కార్యకర్తల్లో సిద్ధాంతపరమైన అవగాహన పెంపొందడానికి, ప్రజా ఉద్యమాలను మరింత విస్తృతంగా నిర్మించడానికి దోహదపడతాయని సిపిఐ పార్టీ వక్తలు ఆశాభావం వ్యక్తం చేశారు.

---

# యూనియన్ పెట్టుకుంటేే... ఉద్యోగాలు తీసేస్తారా..?

**-కార్మిక చట్టాలను ఉల్లంఘిస్తున్న బిస్లరీ ఇంటర్నేషనల్ పరిశ్రమ యాజమాన్యం చర్యలు తీసుకోవాలి**

**అక్రమంగా తొలగించిన కార్మికులను వెంటనే డ్యూటీలోకి తీసుకోవాలి**

**సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు**

**బిస్లరీ కార్మికుల సమ్మె కు సంపూర్ణ మద్దతు... 9వ రోజుకు చేరిన సమ్మె.**




సంగారెడ్డి జూన్ 19 మనం న్యూస్ ప్రతినిధి : పటాన్చెరు పాశమైలారం పారిశ్రామిక ప్రాంతంలోని బిస్లరీ ఇంటర్నేషనల్ ప్రైవేట్ లిమిటెడ్ పరిశ్రమల్లో చట్టబద్ధంగా కార్మికులు యూనియన్ ఏర్పాటును యాజమాన్యం గుర్తించకుండా, కార్మికులను అక్రమంగా డిస్మిస్ చేసిందని సీపీఎం జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు అన్నారు.

ఈరోజు పాశమైలారం పరిధిలో బిస్లరీ కార్మికులు చేస్తున్న సమ్మె శిబిరాన్ని సిపిఎం ప్రతినిధి బృందం సందర్శించి సమ్మెకు మద్దతు ప్రకటించింది.

ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ యూనియన్ ఏర్పాటు చేసుకుంటే దీనిని సహించలేని యాజమాన్యం కక్ష సాధింపులతో ఐదు మంది



కార్మికులను చట్ట విరుద్ధంగా తొలగించిందన్నారు. తమ న్యాయమైన డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తున్న బిస్లరీ కార్మికులకు సీపీఎం సంఘీభావ మద్దతు ఉంటుందన్నారు. ఇక్కడ పేరుకే బిస్లరీ ఇంటర్నేషనల్ బ్రాండ్ ఉన్నా కార్మికులు పరిస్థితులు దారుణంగా ఉన్నాయన్నారు.

బిస్లరి పరిశ్రమలో సుమారు 50 మంది పర్మినెంట్, 200 మంది కాంట్రాక్ట్ గత 15 సం!!రాలుగా పరిశ్రమ అభివృద్ధి కోసం కార్మికుల అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. బిస్లరీ యాజమాన్యం కార్మిక చట్టాలను తుంగా లో తొక్కుతుందన్నారు.

సమస్యలు అడిగితే కార్మికులను బెదిరించడం వేధించడం ట్రాన్స్ఫర్స్, సస్పెండ్ వంటి చర్యలకు పాల్పడటంతో.. కార్మికులు యూనియన్ పెట్టుకునేందుకు సిద్ధపడిన్నారన్నారు. ఇంటర్నేషనల్ బ్రాండ్ కలిగిన కార్మికుల సంక్షేమం చట్టపరమైన సౌకర్యాలు లేవన్నారు. కార్మిక శాఖ , కార్మిక శాఖ మంత్రి వెంటనే కార్మికుల సమ్మెకు పరిష్కారం చూపాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో పరిశ్రమ యూనియన్ అధ్యకులు అతిమేల మానిక్, యూనియన్ జనరల్ శేఖర్రెడ్డి, నాయకులు నాగరాజు, ప్రశాంత్, రోషన్, రాజు, సంతోష్ రెడ్డి, వివిధ పరిశ్రమల యూనియన్ నేతలు పాల్గొన్నారు.

---

# యూరియా బుకింగ్ యాప్ వినియోగించాలి



**ఏఈఓ శ్రీలత రైతులకు అవగాహన కార్యక్రమం**

అక్కన్నపేట మండలం జూన్ 19 మనం న్యూస్: సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం రామవరం గ్రామంలో వ్యవసాయ విస్తరణ అధికారి (ఏఈఓ) శ్రీలత ఆధ్వర్యంలో రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎల్నినో ప్రభావం వల్ల పంటలపై ఏర్పడే ప్రతికూల పరిస్థితులు, కరువు పరిస్థితులను ఎదుర్కొనే యాజమాన్య పద్ధతులపై రైతులకు వివరించారు. 50 నుంచి 75 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదై, భూమిలో తగినంత తేమ ఏర్పడిన తర్వాతే వర్షాధార పంటల విత్తనాలు వేయాలని సూచించారు. ఎల్నినో ప్రభావం కారణంగా వర్షపాతం తగ్గే అవకాశం ఉండటంతో పాటు వేడి తరంగాలు పెరిగి భూగర్భ జలాల లభ్యత తగ్గవచ్చని, దీని ప్రభావం పంటల దిగుబడులపై పడే అవకాశం ఉందన్నారు. నేల పరీక్షల ఆధారంగా ఎరువులను వినియోగించాలని, అధికంగా యూరియా వాడటం వల్ల నేల ఆరోగ్యం దెబ్బతింటుందని రైతులకు వివరించారు. పంట అవశేషాలను కాల్చడం వల్ల పర్యావరణంతో పాటు నేలలోని సూక్ష్మజీవులు నష్టపోతాయని, వాటిని నేలలో కలియదున్నడం ద్వారా భూసారం పెరుగుతుందని తెలిపారు. అలాగే యూరియా బుకింగ్ యాప్ వినియోగంపై రైతులకు అవగాహన కల్పించారు. రైతులు యాప్ ద్వారా ముందస్తుగా బుకింగ్ చేసుకుని మాత్రమే యూరియా తీసుకోవాలని సూచించారు. మొబైల్ నంబర్ లింక్ కానివారు లేదా యాప్కు సంబంధించిన సందేహాలు ఉన్నవారు రైతు వేదికను సంప్రదించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ శ్రీశైలం, ఉపసర్పంచ్ లింగాల కనుకయ్య, వనపర్తి నరేష్, లింగాల రాజయ్య, లింగాల శ్రీనివాస్, సంతోష్, సురేష్, యాదయ్య, యాదగిరి, వంగపల్లి రమేష్, సత్తయ్య, గట్టయ్య, సురేందర్, కరెంగారి మల్లారెడ్డి, రవితేజ తదితర రైతులు పాల్గొన్నారు.

---

# ప్రైవేట్ పాఠశాలల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలి

**ఏ ఐ వై ఎఫ్ జిల్లా అధ్యక్షుడు జనగాం రాజ్ కుమార్ డిమాండ్.**



హుస్నాబాద్,రిపోర్టర్ :జూన్ 19 మనం న్యూస్: సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా వివిధ మండలాల్లో ఉన్న ప్రైవేటు పాఠశాలలు మరియు కళాశాలలో అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు జనగామ రాజకుమార్ డిమాండ్ చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేటు పాఠశాలల్లో టెక్స్ట్ బుక్స్ తో పాటు నోటుబుక్కులు యూనిఫామ్ షూస్ టై బెల్టు ఐడి కార్డుల పేరిట పేద విద్యార్థులను దోచుకుంటున్నారని దీనిపై డిఇఓ వెంటనే స్పందించి అన్ని పాఠశాలలో తనిఖీలు నిర్వహించాలని ఆయన డిమాండ్ చేశారు.

# దేవుడి పేరుతో ఓట్లు.. కార్పొరేట్ల కోసం పాలన








## కేంద్ర బీజేపీ ప్రభుత్వంపై నర్సారెడ్డి, అంక్ష రెడ్డి ఘాటు విమర్శలు

గజ్వేల్ జూన్ 19 మనం న్యూస్: దేశంలో మతాన్ని, దేవుళ్లను రాజకీయ ప్రయోజనాల కోసం ఉపయోగించుకుంటూ అధికారాన్ని నిలబెట్టుకునేందుకు బీజేపీ ప్రయత్నిస్తోందని గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి తీవ్ర విమర్శలు గుప్పించారు. సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆంక్షా రెడ్డి తో కలిసి కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ జన్మదినాన్ని పురస్కరించుకుని సిద్దిపేట జిల్లా గజ్వేల్ పట్టణంలో నిర్వహించిన రక్తదాన శిబిరం, అన్నదాన కార్యక్రమం, విద్యార్థులకు పూల పంపిణీ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు.

ఈ సందర్భంగా నర్సారెడ్డి మాట్లాడుతూ.. శ్రీరాముడిని ప్రపంచవ్యాప్తంగా కోట్లాది మంది భక్తితో ఆరాధిస్తారని, కానీ బీజేపీ మాత్రం శ్రీరాముడి పేరును ఎన్నికల రాజకీయాలకు వాడుకుంటోందని ఆరోపించారు. ప్రజల విశ్వాసాలను ఓట్లుగా మార్చుకోవడమే బీజేపీ రాజకీయ ఎజెండాగా మారిందని విమర్శించారు. దేశ ప్రజలు ఎదుర్కొంటున్న నిరుద్యోగం, ధరల పెరుగుదల, రైతుల సమస్యలు, యువత భవిష్యత్తు వంటి కీలక అంశాలను పక్కనపెట్టి భావోద్వేగ రాజకీయాలు చేస్తోందని మండిపడ్డారు.

కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం సామాన్య ప్రజల కంటే కార్పొరేట్ శక్తుల ప్రయోజనాలకే పెద్దపీట వేస్తోందని నర్సారెడ్డి ఆరోపించారు. దేశ సంపద కొద్దిమంది చేతుల్లో కేంద్రీకృతమవుతోందని, పేదలు మరింత పేదలుగా మారుతున్న పరిస్థితి నెలకొందని అన్నారు. రైతులు, కార్మికులు, నిరుద్యోగ యువత, మధ్యతరగతి వర్గాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదని విమర్శించారు.

ప్రజల మధ్యకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుంటూ, సామాజిక న్యాయం కోసం నిరంతరం పోరాటం చేస్తున్న నాయకుడు రాహుల్ గాంధీ అని ఆయన పేర్కొన్నారు. ద్వేష రాజకీయాలకు ప్రత్యామ్నాయంగా ప్రేమ, ఐక్యత, సామరస్యాన్ని చాటిచెప్పే నాయకత్వం దేశానికి అవసరమని, ఆ పాత్రను రాహుల్ గాంధీ సమర్థవంతంగా పోషిస్తున్నారని అన్నారు.

జన్మదిన వేడుకల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ చేపట్టిన 'నఫరత్ కే బజార్ మే మొహబ్బత్ కా దుకాన్' కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు పూలను పంపిణీ చేశారు. సమాజంలో ప్రేమ, సౌభ్రాతృత్వం, ఐక్యత పెంపొందించడమే ఈ కార్యక్రమం లక్ష్యమని నాయకులు తెలిపారు.

రాష్ట్ర రాజకీయాలపై కూడా నర్సారెడ్డి స్పందిస్తూ.. వివిధ సర్వేల ప్రకారం గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనకు, రెండేళ్ల కాంగ్రెస్ పాలనకు ప్రజలు సమాన స్థాయిలో మద్దతు ఇస్తున్నారని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికీ చేరుతున్నాయని, ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరుస్తున్నాయని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో మరో రెండు పర్యాయాలు అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు.

రానున్న రోజుల్లో రాహుల్ గాంధీని దేశ ప్రధానమంత్రిగా చూడడమే కాంగ్రెస్ కార్యకర్తల లక్ష్యమని, గ్రామస్థాయి నుంచి పార్టీని బలోపేతం చేసేందుకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని నర్సారెడ్డి పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు ఆంక్షా రెడ్డి, హౌసింగ్ బోర్డు మాజీ కార్పొరేషన్ చైర్మన్ మడుపు భూమారెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్లు నరేందర్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, విజయమోహన్, వైస్ చైర్మన్ సర్దార్ ఖాన్, ప్రభాకర్ గుప్తా పరుచురామ్,పీసీసీ కార్యదర్శి నెంటూరు రంగారెడ్డి, జిల్లా యూవజన కాంగ్రెస్ అధ్యక్షుడు రాజా శేఖర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఎస్సీ సెల్ అధ్యక్షులు కరుణాకర్ వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు కౌన్సిలర్లు, సర్పంచులు, పార్టీ నాయకులు, కార్యకర్తలు, యువజన కాంగ్రెస్ నాయకులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# ఝరాసంగం మండల కేంద్రంలో ఘనంగా రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు

## ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేసిన మాజీ ఎంపీపీ హనుమంతరావు పాటిల్





ఝరాసంగం మనం న్యూస్ జూన్19: కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ జన్మదిన వేడుకలు: ప్రభుత్వ ఆసుపత్రిలో పండ్ల పంపిణీ చేసిన హనుమంతరావు పాటిల్ కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ మాజీ మండల ప్రెసిడెంట్ హనుమంతరావు పాటిల్ ,ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ వార్డులలో చికిత్స పొందుతున్న రోగులను హనుమంతరావు పాటిల్ పరామర్శించి, వారికి పండ్లు, రొట్టెలను అందజేశారు. రాహుల్ గాంధీ నిరుపేదల సంక్షేమం కోసం, దేశ ప్రజల ఐక్యత కోసం నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన కొనియాడారు. ఆయన ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మల్లికార్జున్ పటేల్, షేక్ అష్రఫ్ అలీ, మాజీ సర్పంచ్ పెంటప్ప, రుద్రయ్య స్వామి , సిద్దు పటేల్, మహబూబ్ జానీ, మైనార్టీ యువ నాయకుడు ఫక్రుద్దీన్, భూపన్పల్లి సర్పంచ్ అమృత్ ,రాములు , ఎంపీ నవాజ్ రెడ్డి ,కార్యకర్తలు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.గ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలను పురస్కరించుకొని స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పండ్లను పంపిణీ చేశారు. కాంగ్రెస్ పార్టీ మాజీ మండల ప్రెసిడెంట్ హనుమంతరావు పాటిల్ ,ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆసుపత్రిలోని వివిధ వార్డులలో చికిత్స పొందుతున్న రోగులను హనుమంతరావు పాటిల్ పరామర్శించి, వారికి పండ్లు, రొట్టెలను అందజేశారు. రాహుల్ గాంధీ నిరుపేదల సంక్షేమం కోసం, దేశ ప్రజల ఐక్యత కోసం నిరంతరం కృషి చేస్తున్నారని ఆయన కొనియాడారు. ఆయన ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు, మల్లికార్జున్ పటేల్, షేక్ అష్రఫ్ అలీ, మాజీ సర్పంచ్ పెంటప్ప, రుద్రయ్య స్వామి , సిద్దు పటేల్,బక్కప్ప పాటిల్. సంగమేశ్వర్ మహబూబ్ జానీ, మైనార్టీ యువ నాయకుడు ఫక్రుద్దీన్, సర్పంచ్ అమృత్ ,రాములు , నవాజ్ రెడ్డి ,కార్యకర్తలు.హబూబ్ జానీ, మైనార్టీ యువ నాయకుడు ఫక్రుద్దీన్, బొపన్ పల్లి సర్పంచ్ అమృత్ ,రాములు ,నవాజ్ రెడ్డి. ఇజ్రాఉల్. దత్త.. మౌలానా..సాబీల్ ,కార్యకర్తలు మరియు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.



# గ్రామీణ మహిళల ఆర్థిక సాధకారితకు ముల్కనూర్ మహిళా డెయిరీ చేస్తున్న కృషి ఆదర్శనీయం

## మహిళా డెయిరీని సందర్శించిన డాక్టర్ ఎస్ఎల్ఎన్ టి శ్రీనివాస్

హుస్నాబాద్,రిపోర్టర్ :జూన్ 19 మనం న్యూస్: హుస్నాబాద్:సహకార రంగ నిపుణులు,మెంబర్,ఆల్ ఇండియా అథర్స్ కమిటీ,కేంద్ర సహకార మంత్రిత్వ శాఖ భారత ప్రభుత్వం డా.ఎస్.ఎల్.ఎన్.టి. శ్రీనివాస్ ముల్కనూర్ మహిళా డెయిరీని సందర్శించి సంస్థ కార్యకలాపాలను శుక్రవారం పరిశీలించారు.ఈ సందర్భంగా పాల సేకరణ,నాణ్యత నియంత్రణ,మహిళా సభ్యుల భాగస్వామ్యం,విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ,మార్కెటింగ్ ఆర్థిక నిర్వహణ అంశాలపై డెయిరీ ఎండీ భాస్కర్ రెడ్డితో చర్చించారు.గ్రామీణ మహిళల ఆర్థిక సాధికారతకు ముల్కనూర్ మహిళా డెయిరీ చేస్తున్న కృషి ఆదర్శప్రాయమని డాక్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు.డెయిరీ అభివృద్ధి, విస్తరణ,మహిళా సభ్యుల సంక్షేమం కోసం మేనేజింగ్ డైరెక్టర్ భాస్కర్ రెడ్డి అందిస్తున్న దూరదృష్టి నాయకత్వం,అంకితభావం, నిరంతర కృషిని డా. శ్రీనివాస్ ప్రత్యేకంగా అభినందించారు.అలాగే సంస్థ సిబ్బంది సభ్యులు నిబద్ధతతో అందిస్తున్న సేవలు డెయిరీ విజయానికి బలమైన పునాదిగా నిలుస్తున్నాయని ప్రశంసించారు.సహకార స్ఫూర్తితో మహిళల ఆదాయ వృద్ధి, ఉపాధి కల్పన,గ్రామీణాభివృద్ధికి ఈ సంస్థ విశిష్ట సేవలు అందిస్తోందని ఆయన పేర్కొన్నారు.భవిష్యత్తులో శిక్షణ,డాక్యుమెంటేషన్, సామర్థ్య వృద్ధి,సంస్థాగత అభివృద్ధి కార్యక్రమాలలో తన వంతు సహకారాన్ని అందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు.ఈ సంస్థ పురోగతి రెండు తెలుగు రాష్ట్రాలకి గర్వ కారణం అని డాక్టర్ శ్రీనివాస్ పేర్కొన్నారు.







## అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే జిఎంఆర్

### గుమ్మడిదలలో 3 కోట్ల13 లక్షల రూపాయల పనులకు శంకుస్థాపన

గుమ్మడిదల ( మనం న్యూస్ ) జూన్ 19 : గుమ్మడిదల మున్సిపల్ పరిధిలోని వివిధ వార్డులలో మూడు కోట్ల 13 లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న వివిధ అభివృద్ధి పనులకు శుక్రవారం ఉదయం మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్, వైస్ చైర్మన్ చిమ్ముల సంధ్యా గోవర్ధన్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ దశరథ్ ఆయా వార్డు కౌన్సిలర్లతో కలిసి పటాన్చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి శంకుస్థాపనలు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి వార్డు అభివృద్ధికి దశలవారీగా నిధులు మంజూరు చేస్తూ... అభివృద్ధికి ప్రత్యేకగా తీర్చిదిద్దుతున్నామని తెలిపారు. ప్రజలకు జవాబుదారీగా పనిచేసినప్పుడే వారి మన్ననలు పొందుతామని అన్నారు. ప్రభుత్వం అందించే నిధులతో పాటు... స్థానిక పరిశ్రమల ద్వారా సి ఎస్ ఆర్ నిధులతో పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుడుతున్నామని చెప్పారు. అనంతరం గుమ్మడిదలలో నూతనంగా నిర్మించిన ముదిరాజ్ సంఘం భవనాన్ని స్థానిక నేతలతో ఆ సంఘ సభ్యులతో కలిసి ఆయన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆయా అవార్డు కౌన్సిలర్లు, కో ఆప్షన్ సభ్యులు, బి ఆర్ ఎస్ రాష్ట్ర నాయకులు చిమ్ముల గోవర్ధన్ రెడ్డి, మాజీ ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## యోగాతో మానసిక ప్రశాంతత లభిస్తుంది

### వీణ యేలేశ్వరా

వర్గల్ జూన్ 18 (మనం న్యూస్): యోగా ద్వారా ఒత్తిడి తగ్గి ఆరోగ్యం మెరుగు పడడంతో పాటు మానసిక ప్రశాంతత లభిస్తుందని ఈషా ఫౌండేషన్ వాలంటరీ వీణ యేలేశ్వరా పేర్కొన్నారు. ఈనెల 21వ తేదీన నిర్వహించే అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని ముందస్తుగా శుక్రవారం కావేరి విశ్వవిద్యాలయం లో యోగా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు యోగ ఆసనాలు, ప్రాణాయామం, ధ్యాన పద్ధతులను బోధించారు. అనంతరం మాట్లాడుతూ.. విద్యార్థులు యోగాను నిత్యజీవితంలో భాగం చేసుకోవాలన్నారు. యోగ శరీరక ఆరోగ్యం, మానసిక ప్రశాంతత, ఏకాగ్రత, సమగ్ర వ్యక్తిత్వ వికాసానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. కార్యక్రమంలో విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ డాక్టర్ వి. ప్రవీణ్ రావు, రిజిస్టర్ డాక్టర్ బి. శ్రీనివాసు డైరెక్టర్ హర్షా రావు, డీన్ లు డాక్టర్ ప్రతాప్ కుమార్ రెడ్డి, కొండ శ్రీనివాస్, సునీత మెహతా. ఐ క్యు ఏసి హెడ్ డాక్టర్ కవిత రాణి, సీనియర్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఎస్ఐఆర్ ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలి

### జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్




సంగారెడ్డి, జూన్ 19 మనం న్యూస్ ప్రతినిధి : ఓటరు జాబితాలో ఎలాంటి తప్పిదాలకు తావు లేకుండా సమగ్రంగా, పారదర్శకంగా రూపొందించేందుకు చేపట్టిన స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ (ఎస్ ఐ ఆర్)-2026 ప్రక్రియను పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం హైదరాబాద్ నుంచి రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సుదర్శన్ రెడ్డి సంబంధిత ఉన్నతా ధికారులతో కలిసి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి ఓటరు జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ కార్యక్రమం పురోగతిని సమీక్షించారు. ఈ సందర్భంగా ప్రధాన ఎన్నికల అధికారి మాట్లాడుతూ, బూత్ లెవల్ ఆఫీసర్లు, బూత్ లెవల్ ఏజెంట్లకు ఈ నెల 24వ తేదీలోగా శిక్షణ కార్యక్రమాలను పూర్తి చేయాలని సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం నిర్దేశించిన షెడ్యూల్ ప్రకారం జూన్ 25వ తేదీ నుంచి బి ఎల్ ఓ లు తమ పోలింగ్ కేంద్రాల పరిధిలో ఇంటింటికి వెళ్లి ఎన్యుమరేషన్ ఫారాలను పంపిణీ చేయాలని తెలిపారు. అక్టోబర్ 1వ తేదీన తుది ఓటరు జాబితా ప్రచురించే వరకు ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం అన్ని కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని సూచించారు. అలాగే స్పెషల్ ఇంటెన్సివ్ రివిజ్న ప్రజల్లో విస్తృత అవగాహన కల్పించేలా ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ సందర్భంగా సంగారెడ్డి కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ, జిల్లాలో ఎస్ఐఆర్ ప్రక్రియను ఎన్నికల సంఘం మార్గదర్శకాలు, షెడ్యూల్కు అనుగుణంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని తెలిపారు. ప్రక్రియను విజయవంతంగా నిర్వహించేందుకు ప్రత్యేక చర్యలు చేపట్టామని, అన్ని స్థాయిల్లో శిక్షణ కార్యక్రమాలు నిర్వహించినట్లు వెల్లడించారు. ఈఆర్వోలు, ఏఈఆర్వోల స్థాయిలో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించామని, జిల్లా స్థాయిలో కూడా మరో రెండు రోజుల్లో సమావేశాలు నిర్వహించేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు. బూత్ లెవల్ అధికారులకు శిక్షణ కార్యక్రమాలు పూర్తి చేశామని, ఇంటింటి సర్వే సందర్భంగా బి ఎల్ ఓ లు నిర్వర్తించాల్సిన విధులు, బాధ్యతలపై సమగ్ర అవగాహన కల్పిస్తున్నామని చెప్పారు. ఎన్నికల సంఘం నిర్దేశించిన గడువులోపు ఎస్ఐఆర్ ప్రక్రియను సజావుగా పూర్తి చేసేందుకు అవసరమైన అన్ని చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ పేర్కొన్నారు.

ఈ వీడియో కాన్ఫరెన్స్లో అడిషనల్ కలెక్టర్లు సంగీత, పాండు, రెవెన్యూ డివిజనల్ అధికారులు, ఎన్నికల విభాగం అధికారులు పాల్గొన్నారు.





## మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26000 ఇవ్వాలి

### సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు : నాగేశ్వరరావు

గుమ్మడిదల ( మనం న్యూస్ ) జూన్ 19 : మున్సిపల్ కార్మికులకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు బి నాగేశ్వరరావు ఆ సంఘం కార్యదర్శి రవీందర్ చారి డిమాండ్ చేశారు. శుక్రవారం నాడు మున్సిపల్ కార్యాలయం ముందు కార్మికులతో ధర్నా నిర్వహించి అనంతరం మున్సిపల్ కమిషనర్ దశరథ్ కి వింత పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారు 70000 మంది మున్సిపల్ కార్మికులు ఉన్నారని ప్రతిరోజు ఉదయం నుంచి సాయంత్రం వరకు పట్టణాలను శుభ్రంగా ఉంచే కార్యక్రమంలో భాగంగా విధులు నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. చాలా కాలంగా విధులు నిర్వహిస్తున్న వృత్తి నైపుణ్య కార్మికులకు పర్మనెంట్ చేయాలని కోరారు. ఈఎస్ఐ, పిఎఫ్ డబ్బులు తమ జీవితంలో ప్రతినెల తీసుకుంటున్నప్పటికీ ఈఎస్ఐ కార్డు ద్వారా ఎటువంటి చికిత్సలకు వీలుకాకుండా ఉందని దీనిపై పూర్తి విచారణ జరిపి చర్యలు చేపట్టాలని చెప్పారు. విధులు నిర్వహిస్తున్న సమయంలో ఆకస్మికంగా మరణిస్తే ఇన్సూరెన్స్ రూపేనా 50 లక్షలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కార్మికులకు నూనెలు, సబ్బులు తదితర వాటిని అందరికీ అందజేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆనంద రెడ్డి, మల్లేష్, మహేష్, వీరేశం, నరసింహ, సాయి, శ్రీశైలం, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## పాఠశాల బస్సులను ప్రత్యేక తనిఖీ చేసిన ట్రాఫిక్ సిఐ

### డ్రైవర్లు యూనిఫామ్ మరియు గుర్తింపు చిహ్నాన్ని ధరించాలి ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ

గజ్వేల్ జూన్ 19 మనం న్యూస్: పాఠశాల బస్సులను ప్రత్యేక తనిఖీ కార్యక్రమాన్ని గజ్వేల్ ట్రాఫిక్ సిఐ సత్యనారాయణ నిర్వహించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల బస్సుల భద్రతా ప్రమాణాలు మరియు సంబంధిత పత్రాలను క్షుణ్ణంగా తనిఖీ చేయడం జరిగిందని,పాఠశాల యాజమాన్యాలు, డ్రైవర్లు మరియు సహాయక సిబ్బందికి విద్యార్థుల భద్రతకు సంబంధించిన పలు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు.

బస్సు డ్రైవర్లు పరిశుభ్రమైన యూనిఫాం ధరించి, నేమ్ బ్యాడ్జ్తో విధులు నిర్వహించాలిని, వాహనానికి చెల్లుబాటు అయ్యే ఫిట్నెస్ సర్టిఫికెట్ పర్మినెంట్ ఇన్సూరెన్స్ పొల్యూషన్ అండర్ కంట్రోల్ సర్టిఫికెట్ తప్పనిసరిగా ఉండాలని సూచించడం జరిగింది. ప్రతి బస్సులో ప్రథమ చికిత్స సామాగ్రి అందుబాటులో ఉండేలా చూసుకోవాలని అలాగే జిపిఎస్ పరికరం అమర్చబడి ఉండాలని సూచించారు. వీటితో పాటుగా ప్రతి బస్సులో ఒక హెల్పర్ తప్పనిసరిగా ఉండాలని బస్సు సీటింగ్ సామర్థ్యానికి మించి విద్యార్థులను ఎక్కించకూడదని సూచించడం జరిగింది.

బస్సులో ఎమర్జెన్సీ ఎగ్జిట్ సక్రమంగా పనిచేస్తుందో లేదో తనిఖీ చేయడం జరిగింది. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని అన్ని నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని పాఠశాల యాజమాన్యాలకు సూచించారు.

విద్యార్థుల సురక్షిత ప్రయాణం కోసం పాఠశాల బస్సులు నిర్దేశించిన అన్ని భద్రతా ప్రమాణాలను పాటించాలని గజ్వేల్ ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ సత్యనారాయణ కోరారు.పోలీస్ కమిషనర్ ఆదేశాల మేరకు ఈ రోజు గజ్వేల్ పట్టణంలోని పిడిచేడు రోడ్డుపై పాఠశాల బస్సులపై ప్రత్యేక తనిఖీ నిర్వహించడం జరిగింది ట్రాఫిక్ సి సత్యనారాయణ తెలిపారు ఈ కార్యక్రమంలో ఎస్సై జగదీశ్వర్ ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# గిరిజన బిడ్డపై బిఆర్ఎస్ నాయకులు మాటలను వెనక్కి తీసుకోవెక్కిలి



అక్కన్నపేట మండలం జూన్ 19 మనం న్యూస్: ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడి, పూజింపబడతారో అక్కడ దేవతలు కొలువై ఉంటారు, ఎక్కడైతే స్త్రీలు గౌరవించబడరో, అక్కడ చేసే ఎలాంటి సత్కార్యాలైనా నిష్ఫలంగా (వ్యర్థంగా) మిగిలిపోతాయి ,అని సంస్కృత శ్లోకం విశదపరుస్తుంది, అక్కన్నపేట మండలంలో రామవరం గ్రామంలో బి ఆర్ ఎస్ నాయకులు గిరిజన ఉద్యోగి పై అసభ్యకరంగా ప్రవర్తించడం పట్ల వారి బి ఆర్ ఎస్ నాయకులను కఠినంగా శిక్షించాలి అల్ ఇండియా బంజారా సేవా సంఘం సిద్దిపేట జిల్లా అద్యక్షులు ధరావత్ తిరుపతి నాయక్ తీవ్రంగా ఖండించారు.

అంత గొప్ప సంస్కృతిక వారసత్వం కలిగిన భారతదేశంలో మనం జీవిస్తున్నాము, అలాంటి స్త్రీలను నేడు సభ్య సమాజం తలదించుకునే విధంగా హేళన చేస్తూ అవహేళనను గురిచేస్తూ అక్కన్నపేట మండలంలోని రామవరం గ్రామంలో ఏఈఓ అగ్రికల్చర్ ఎంప్లాయ్ పట్ల అక్కన్నపేట బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అసభ్యకరంగా ప్రదర్శించడం బాధాకరం బి ఆర్ ఎస్ కార్యకర్తలము అని చెప్పుకుంటూ తిరిగే బి ఆర్ ఎస్ పార్టీ బడా నాయకులు ఒక గిరిజన ఆడబిడ్డ పట్ల అవహేళన,అసభ్య పదజాలంతో హృదయం గాయపరిచే విధంగా మాట్లాడటం భారతీయ రాష్ట్ర సమితి అని చెప్పుకుని తిరిగే వారికి భారతీయ సంస్కృతి మీద ఏమాత్రం విలువలు లేవు అని తేట తెల్లం అవుతుంది సొంత ఇంటి ఆడబిడ్డను గౌరవించలేని అధినాయకత్వాల క్రింద పనిచేస్తున్న వారి ప్రవర్తన అంతకు మించి అన్నట్లుగా ఉంటుంది సాటి స్త్రీని గౌరవించలేని ఈ ఉద్యమ పార్టీ అని చెప్పుకొని తిరిగే వారు సమాజాన్ని ఎంత బాగు చేస్తారు గిరిజన బిడ్డ అని చూడకుండా స్త్రీని అవహేళనగా, అసభ్యంగా ప్రదర్శించిన వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అల్ ఇండియా బంజారా సేవా సంఘం జిల్లా అద్యక్షులు డి, టి,నాయక్ డిమాండ్ చేశారు ఈ లాంటి వారిపట్ల పోలీసులు కఠినంగా వ్యవహరించి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డి,టి,నాయక్ కోరారు

# నాబార్డ్ సిద్ధిపేట జిల్లా కార్యాలయం ప్రారంభోత్సవ కార్యక్రమ నివేదిక





సిద్దిపేట రిపోర్టర్, జూన్19 మనం న్యూస్: సిద్దిపేటలో నాబార్డ్ జిల్లా కార్యాలయాన్ని (డిస్ట్రిక్ట్ ఆఫీస్ ) నాబార్డ్ తెలంగాణ ప్రాంతీయ కార్యాలయం ప్రధాన మహాప్రబంధకులు (సీజీమ్) బి. ఉదయ్ భాస్కర్ ఘనంగా ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో నాబార్డ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ (ఏజీమ్) సి. సునీల్ చిట్టంపల్లి, సిద్ధిపేట జిల్లా అభివృద్ధి మేనేజర్ ( డి డి ఎం) జి. నిఖిల్ రెడ్డి , వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు, బ్యాంకర్ల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థలు (ఎన్ జి ఓ)రైతు ఉత్పత్తిదారుల సంస్థలు ( ఎఫ్ పీ ఓ), స్వయం సహాయక సంఘాల (ఎస్ హెచ్ జి) ప్రతినిధులు మరియు ఇతర భాగస్వామ్య వర్గాల సభ్యులు పాల్గొన్నారు.

ఈ కార్యక్రమానికి జిల్లా స్థాయి ప్రముఖ అధికారులు మరియు బ్యాంకింగ్ రంగ ప్రతినిధులు హాజరయ్యారు. వారిలో లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ ( ఎల్ డి ఎం ) హరిబాబు, రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ (ఖఖిఉఖీఐ) డైరెక్టర్ గెమునాయక్ రాథోడ్, వ్యవసాయ శాఖ సహాయ ప్రాజెక్టు డైరెక్టర్ ( ఏపీ డి ) సుధీర్, మెప్మా (ఊఓఅ) ప్రాజెక్టు డైరెక్టర్ హనుమంత్ రెడ్డి , చేర్యాల వ్యవసాయ శాఖ సహాయ సంచాలకురాలు రాధిక , జిల్లా పరిశ్రమల కేంద్రం (ృఐఇ) ఉృఇ ఎం. శిరీష , సహకార శాఖ అదనపు రిజిస్ట్రార్ వర్మ , తెలంగాణ గ్రామీణ బ్యాంకు ప్రాంతీయ మేనేజర్ రాజయ్య , మెదక్ జిల్లా సహకార కేంద్ర బ్యాంకు (ృఇఇఆ) డీజీఎం విశ్వేశ్వర్ , వివిధ వాణిజ్య మరియు గ్రామీణ బ్యాంకుల ప్రతినిధులు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పాల్గొన్నారు.

సభను ఉద్దేశించి ప్రసంగించిన బి. ఉదయ్ భాస్కర్ , గ్రామీణాభివృద్ధి, సుస్థిర వ్యవసాయం, గ్రామీణ మౌలిక సదుపాయాల కల్పన, జీవనోపాధి అవకాశాల విస్తరణ మరియు గ్రామీణ ఆర్థికాభివృద్ధిలో నాబార్డ్ పోషిస్తున్న కీలక పాత్రను వివరించారు. రైతులు, గ్రామీణ పారిశ్రామికవేత్తలు, స్వయం ఉపాధి వర్గాలు మరియు రైతు ఉత్పత్తిదారుల సంస్థలకు బ్యాంకులు సకాలంలో, తగిన స్థాయిలో రుణ సహాయం అందించాలని ఆయన సూచించారు. అదేవిధంగా, వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతికత వినియోగం, ఉద్యానవన పంటల ప్రోత్సాహం, పశుసంవర్ధక మరియు అనుబంధ వ్యవసాయ కార్యకలాపాల అభివృద్ధి ద్వారా పంటల వైవిధ్యీకరణ (క్రాప్ డైవర్సిఫికేషన్) సాధించాల్సిన అవసరాన్ని ఆయన నొక్కిచెప్పారు. గ్రామీణ ప్రాంతాల సమగ్రాభివృద్ధి కోసం ప్రభుత్వ శాఖలు, బ్యాంకులు, సహకార సంస్థలు మరియు ఇతర భాగస్వామ్య వర్గాలు సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.



ఈ సందర్భంగా జి. నిఖిల్ రెడ్డి , సిద్ధిపేట జిల్లాలో నాబార్డ్ అమలు చేస్తున్న వివిధ అభివృద్ధి కార్యక్రమాలు, రైతు ఉత్పత్తిదారుల సంస్థల ప్రోత్సాహం, స్వయం సహాయక సంఘాల బలోపేతం, గ్రామీణ జీవనోపాధి కార్యక్రమాలు మరియు ఆర్థిక సమ్మిళితత (ఫైనాన్సియల్ ఇంక్లూషన్) కోసం చేపడుతున్న చర్యలను వివరించారు.

ప్రారంభోత్సవ కార్యక్రమం అనంతరం, నాబార్డ్ సీజీఎం బి. ఉదయ్ భాస్కర్ సిద్ధిపేట రూరల్ సెల్ఫ్ ఎంప్లాయ్మెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్ (ఖఖిఉఖీఐ) కేంద్రాన్ని సందర్శించారు. అక్కడ నిర్వహిస్తున్న నైపుణ్యాభివృద్ధి శిక్షణ కార్యక్రమాలు, స్వయం ఉపాధి ప్రోత్సాహక కార్యక్రమాలు మరియు గ్రామీణ యువతకు అందిస్తున్న అవకాశాలపై సమీక్ష నిర్వహించి, సంస్థ పనితీరును అభినందించారు. నాబార్డ్ సిద్ధిపేట జిల్లా కార్యాలయం ప్రారంభం ద్వారా జిల్లా స్థాయిలో నాబార్డ్ సేవలు మరింత చేరువ కావడంతో పాటు, బ్యాంకింగ్ రంగం, ప్రభుత్వ శాఖలు, రైతు సంస్థలు మరియు గ్రామీణాభివృద్ధి సంస్థల మధ్య సమన్వయం మరింత బలోపేతం కానుంది. ఈ కార్యాలయం జిల్లా గ్రామీణాభివృద్ధి, వ్యవసాయ పురోగతి, ఆర్థిక సాధికారతకు ఒక ముఖ్యమైన కేంద్రంగా నిలుస్తుందని పలువురు అభిప్రాయపడ్డారు.

# నేడు పలు గ్రామాల్లో విద్యుత్ అంతరాయం

వర్గల్ జూన్19 (మనం న్యూస్): విద్యుత్ నిర్వాణ పనులు, విద్యుత్ ప్రమాదాల నివారణర్థం విద్యుత్ వైర్ల కింద చెట్ల తొలగింపు కార్యక్రమం చేపడుతున్నందున శనివారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు 11 కెవి పాములపర్తి ఫీడర్, నెంటూర్ ఇండస్ట్రియల్ ఫీడర్, సీతారాంపల్లి ఫీడర్, గౌరారం పోలీస్ క్వార్టర్స్ ప్రాంతం తునికికల్స గ్రామం లో విద్యుత్ అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఏఈ వాసుదేవరావు తెలిపారు. సంబంధిత గ్రామాల ప్రజలు అధికారులు ప్రజాప్రతినిధులు విద్యుత్ అంతరాయానికి సహకరించాలని కోరారు.



# లోక్ అద్దాలత్‌ను వినియోగించుకోవాలి హుస్నాబాద్ కోర్టు జడ్జ్ రేవతి పిలుపునిచ్చారు

హుస్నాబాద్, రిపోర్టర్ :జూన్ 19 మనం న్యూస్: సిద్దిపేట జిల్లా హుస్నాబాద్ కోర్టు ప్రాంగణంలో శనివారం జరిగే లోక్ అదాలత్ ను కక్షిదారులు వినియోగించుకోవాలని హుస్నాబాద్ జడ్జ్ రేవతి పిలుపునిచ్చారు ప్రజలు తమ విలువైన సమయాన్ని డబ్బును వృధా చేసు కోవద్దన్నారు రాజీ పడే కేసులలో పరిష్కరించుకోవాలని అన్నారు చెక్ బోన్స్ భూ తగాదాలు వరకట్నం లాంటి కేసులు ఉన్న కక్షిదారులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలన్నారు



# సీసీ రోడ్డు పనులు ప్రారంభం

అక్కన్నపేట మండలం జూన్ 19, మనం న్యూస్: అక్కన్నపేట మండలంలోని మైసమ్మ వాగు తండ గ్రామపంచాయతీలో శుక్రవారం సీసీ రోడ్డు పనులు ప్రారంభించారు. కాగా కాంగ్రెస్ పార్టీ అక్కన పేట మండల అధ్యక్షుడు జంగపల్లి ఐలయ్య సీసీ రోడ్ల పనుల ప్రారంభోత్సవంలో పాలుపంచుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీరాజ్ ఏఈ బిక్షపతి, అక్కన్నపేట సర్పంచ్ సంపత్ తదితరులు పాల్గొన్నారు. ఎన్నో ఏళ్ల కల నెరవేరుతున్నందుకు గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. గ్రామానికి సీసీ రోడ్లు మంజూరుకు చొరవ చూపిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు ఈ సందర్భంగా మైసమ్మ వాగు తండా సర్పంచ్ కృష్ణా నాయక్ ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలియజేశారు.

# యూరియా కొరత, బ్లాక్ మార్కెటింగ్ ఆరోపణలు అవాస్తవం

**తస్లీమా సుల్తానా మండల వ్యవసాయ అధికారి**



అక్కన్నపేట మండలం జూన్ 19 మనం న్యూస్: అక్కన్నపేట మండలంలో యూరియా కొరత, బ్లాక్ మార్కెటింగ్ జరుగుతోందంటూ వచ్చిన వార్తలు వాస్తవ పరిస్థితులకు విరుద్ధమని మండల వ్యవసాయ అధికారి తస్లీమా సుల్తానా స్పష్టం చేశారు. ఈ మేరకు గ్రోమోర్ ఎరువుల విక్రయ కేంద్రాన్ని స్వయంగా తనిఖీ చేసి యూరియా నిల్వలు, విక్రయ విధానం, రైతులకు సరఫరా ప్రక్రియను పరిశీలించినట్లు తెలిపారు.


తనిఖీ సమయంలో ఎటువంటి అవకతవకలు గుర్తించబడలేదని, విక్రయ కేంద్రంలో 1100 యూరియా బస్తాలు యూరియా యాప్లో నమోదు చేయబడి రైతులకు పారదర్శకంగా విక్రయించబడుతున్నాయని వెల్లడించారు. రైతులు యాప్ ద్వారా ముందస్తు బుకింగ్ చేసుకుని కేంద్రానికి వచ్చి యూరియాను కొనుగోలు చేస్తున్నారని చెప్పారు. ఒకేసారి 10 నుంచి 15 మంది రైతులు రావడంతో క్యూ ఏర్పడిందని, దీనిని యూరియా కొరతగా భావించడం సరైంది కాదని వివరించారు. ఆన్లైన్ విధానంలో యూరియా విక్రయం జరుగుతున్నందున బుకింగ్ ఐడీ ధృవీకరణ, ఆధార్ నమోదు, వేలిముద్ర లేదా ఓటిపి నిర్ధారణ, విక్రయ రిజిస్టర్ నమోదు, బిల్లు జారీ వంటి ప్రక్రియలకు ఒక్కో రైతుకు 3 నుంచి 5 నిమిషాల సమయం పడుతుందని తెలిపారు. ఎరువుల డీలర్లు యూరియా లేదా ఇతర ఎరువులను లింక్ చేసి విక్రయించరాదని, రైతులను ఇతర ఉత్పత్తులు కొనుగోలు చేయాలని బలవంతం చేయరాదని, అలాగే ప్రభుత్వం నిర్ణయించిన గరిష్ట చిల్లర ధర కంటే అధిక ధరలకు విక్రయించరాదని స్పష్టమైన ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. ఈ నిబంధనలు ఉల్లంఘించిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గ్రోమోర్ విక్రయ కేంద్రంలో యూరియా ప్రభుత్వ నిర్ణయించిన ధరలకే విక్రయించబడుతోందని, రైతుల నుంచి ఎలాంటి అదనపు మొత్తాలు వసూలు చేయలేదని, ఇతర ఉత్పత్తులతో లింకేజ్ విక్రయాలు కూడా అమలు చేయడం లేదని తనిఖీలో నిర్ధారణ అయినట్లు తెలిపారు. ప్రస్తుతం మండలంలో యూరియా పంపిణీ సజావుగా కొనసాగుతోందని, యూరియా యాప్ ద్వారా అర్హులైన రైతులకు పారదర్శకంగా ఎరువులు అందుతున్నాయని పేర్కొన్నారు. రైతులు కూడా ప్రస్తుత విధానంపై సంతృప్తి వ్యక్తం చేస్తున్నారని చెప్పారు.

యూరియా కొరత, బ్లాక్ మార్కెటింగ్, అధిక ధరలకు విక్రయాలు లేదా లింకేజ్ విక్రయాలకు సంబంధించిన ఆరోపణలు పూర్తిగా నిరాధారమని వ్యవసాయ శాఖ స్పష్టం చేసింది. రైతులకు యూరియా పంపిణీ, ధరలు లేదా ఇతర ఎరువుల విక్రయాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఎదురైతే వెంటనే వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచించింది. ఫిర్యాదులు అందిన వెంటనే క్షేత్రస్థాయిలో విచారణ నిర్వహించి, ఆరోపణలు నిజమైతే సంబంధిత డీలర్లపై ఎరువుల నియంత్రణ ఉత్తర్వుల ప్రకారం తక్షణ చర్యలు తీసుకుంటామని మండల వ్యవసాయ అధికారి తెలిపారు.

# భూముల మార్కెట్ విలువలు తగ్గించాలని జిల్లా కలెక్టరు, జిల్లా రిజిస్ట్రారుకు బిఆర్ఎస్ నేత నామ రవి కిరణ్ గుప్తా వినతి



జహీరాబాద్ జూన్ 19 మనం న్యూస్: ఇటీవల ప్రభుత్వం పెంచిన భూముల మార్కెట్ విలువలు జహీరాబాద్ పట్టణ ప్రజలకు కంటిమీద కునుకు లేకుండా చేస్తున్నాయని, బహిరంగ మార్కెటు విలువల కంటే ప్రభుత్వ రిజిస్ట్రేషను విలువలు భారీగా పెంచడంతో సామాన్యులపై తీవ్ర ఆర్థిక భారం పడుతోందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారని, పెంచిన మార్కెటు విలువలను తక్షణమే పునఃపరిశీలించి, వాటిని తగ్గించాలని కోరుతూ జహీరాబాద్ పట్టణ ప్రజల తరపున ఆ ప్రాంత బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు నామ రవికిరణ్ గుప్తా సంగారెడ్డి జిల్లా కలెక్టరుకు, జిల్లా రిజిస్ట్రారుకు వేర్వేరుగా వినతి పత్రలు సమర్పించారు. ఈ సందర్భంగా నామ రవి కిరణ్ గుప్తా మాట్లాడుతూ జహీరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని పలు వెనుకబడిన ప్రాంతాలు, బస్తీల్లో నిబంధనలకు విరుద్ధంగా భూముల విలువలను పెంచారని స్థానికులు ఆరోపిస్తున్నారని తెలిపారు. ముఖ్యంగా నాల్ సాబ్ మొహల్లా, ఖాన్ మొహల్లా, సింగీతం మొహల్లా, బాగారెడ్డిపల్లి శివాలయం రోడ్డు లాంటి ప్రాంతాల్లో ఈ పెంపు తీవ్రంగా సామాన్యులపై ప్రభావం చూపుతోందని ఆయన గుర్తు చేశారు. రాచన్నపేట్, సుభాష్ గంజ్ ప్రాంతంలోని కొన్ని బ్లాక్లలో ఏకంగా గజానికి రూ. 40 వేల వరకు విలువను నిర్ధారించడం గమనార్హం, ఇది ఆయా ప్రాంత వాసులకు తీవ్ర ఆందోళనకు గురి చేస్తోంది ఆయన చెప్పారు.అలాగే, గత ప్రభుత్వాలు ఇళ్లు లేని పేదలు, బలహీన వర్గాలకు సర్వే నెంబర్ 275 బాబు మోహన్ కాలనీ, ఫ్రూట్స్ కాలనీలో ఉచితంగా ఇంటి పట్టాలు పంపిణీ చేశాయని ఆయన చెప్పారు. కానీ, ఇప్పుడు ఆ ప్రాంతంలో కూడా భూమి ప్రస్తుత విలువలకూ పొంతన లేకుండా పోయిందని, రిజిస్ట్రేషన్ ఛార్జీలు కట్టలేక సామాన్యులు ఇబ్బందులు పడుతున్నారని వారు అధికారుల దృష్టికి తీసుకెళ్లారని ఆయన తెలిపారు. దయచేసి ఉన్నతాధికారులతో చర్చించి, పెంచిన విలువలను తగ్గించేలా చర్యలు తీసుకోవాలని వారు జిల్లా రిజిస్ట్రార్ను కోరారు.



ఈ కార్యక్రమంలో జహీరాబాద్ పట్టణానికి చెందిన పలువురు నాయకులు, బిఆర్ఎస్ పార్టీ నాయకులు, మాజీ కౌన్సిలరు నామ రవి కిరణ్ గుప్తా, నరేష్ రెడ్డి, చింతా మల్లికార్జున్, మొహమ్మద్ ఖాజా, ఏక్ నాథ్, అజయ్ తదితరుల పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు

నంగునూరు జూన్ 19 మనం న్యూస్:- నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని నంగునూరు మండల



వ్యవసాయ అధికారి గీత హెచ్చరించారు. రాజగోపాల్ పేట ఎస్సై వివేక్ శుక్రవారం నంగునూరులో విత్తన డీలర్ల దుకాణాల తనిఖీ చేపట్టారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి గీత, రాజగోపాలపేట ఎస్సై వివేక్ మాట్లాడుతూ నకిలీ విత్తనాలు విక్రయించ వద్దని చెప్పారు. అనుమతి ఉన్న నాణ్యమైన విత్తనాలను మాత్రమే విక్రయించాన్నారు. అధిక ధరలకు అమ్మకాలు చేపట్ట వద్దని సూచించారు .ప్రతి రైతుకు తప్పనిసరిగా విత్తనాల కొనుగోలు బిల్లులు ఇవ్వాలని ఆదేశించారు. రైతుల అవసరాలను దృష్టిలో ఉంచుకొని సన్న రకం విత్తనాలను అందుబాటులో ఉంచాలని చెప్పారు. దుకాణంలో ఉన్న స్టాకు వివరాలను నమోదు చేయాలని స్పష్టం చేశారు.



# ఎస్ఐఆర్‌పై గుమ్మడిదలలో అవగాహన కార్యక్రమం

గుమ్మడిదల ( మనం న్యూస్ ) జూన్ 19 : ఎస్ ఐ ఆర్ పై గుమ్మడిదల జిల్లా పరిషత్ హై స్కూల్ లో అధికారులు బి ఎల్ ఓ మరియు బి ఎల్ ఏ లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. అర్హులైన వారి ఓట్లు నమోదు చేసి అనర్హుల ఓట్లు తొలగించే విధానాన్ని వారికి క్షుణ్ణంగా తెలియపరిచారు.తప్పులు లేని ఓటరు జాబితాని తయారు చేసే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ పనిచేయాలని అధికారులు సూచించారు. ఈనెల 25 నుండి జూలై 24 వరకు బూతు స్థాయి అధికారులు ప్రతి ఇంటికి వస్తున్నందున ప్రజలు సహకరించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో గుమ్మడిదల తహసీల్దార్ పరమేష్, కమిషనర్ దశరథ్, మాస్టర్ ట్రైనర్లు రామచంద్రారెడ్డి, ఏవి ఎస్ ఎన్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



# ప్రకృతిని రక్షిద్దాం-భావితరాలకు ప్రాణవాయువును అందిద్దాం

## పీచారేగడి తాండ సర్పంచి రమావత్ భీమి బాయి



జహీరాబాద్ జూన్ 19 మనం న్యూస్: వాతావరణ సమతుల్యా తను కాపాడేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమ లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించాలని కోహీర్ మండలం పీచారెగడి తాండ సర్పంచి రమావత్ భీమి బాయి పిలుపునిచ్చారు. పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతి ఒక్కరు తమ తమ స్థాయిలో కృషి కల్పాలని కోరారు. శుక్రవారంనాడు కోహిర్ మండలంలోని పిచరాగడి పాత తాండలోని మండల పరిషత్తు ప్రాథమిక పాఠశాలలో వన మహోత్సవం - 2026 కార్యక్రమాన్ని ఉత్సాహంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కోహిర్ మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు రాథోడ్ వినోద్ కుమార్,పంచాయతీ కార్యదర్శి అక్తర్, పాఠశాల ఉపాధ్యా యురాలు మీనాక్షి, ఫీల్డు అసిస్టెంటు క్రిస్టోఫర్,వార్డు సభ్యులు రాథోడ్ రవీన సంజీవ్ కుమార్,చౌహన్ అనూష బాయి,కాంగ్రెస్ నాయకులు రామావత్ గోపాల్ నాయక్, కేతావత్ లక్ష్మణ్, నాగిశెట్టి, పారశురాం, పాల్గొని పలు ప్రాంతాల్లో మొక్కలు నాటారు.ఈ సందర్భంగా సర్పంచి రమావత్ భీమి బాయి మాట్లాడుతూ మారుతున్న వాతావరణ పరిస్థితుల్లో పర్యావరణ సమతుల్యాన్ని కాపాడటం అత్యంత ఆవశ్యకం అని పేర్కొన్నారు. భావితరాలకు ఆరోగ్యకరమైన జీవనాన్ని, సహజ సిద్ధమైన ప్రాణవాయువును అందించేందుకే ఈ వన మహోత్సవం ద్వారా విస్తృతంగా మొక్కలు నాటుతున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలంటే కేవలం అధికారులు, ప్రజాప్రతినిధులు మాత్రమే కాకుండా, ప్రతి ఒక్కరూ తమ వంతు సామాజిక బాధ్యతగా మొక్కలు నాటాలని కోరారు. అలాగే నాటిన ప్రతి మొక్కనూ కంటికి రెప్పలా సంరక్షించు కోవాలని గ్రామస్తులకు సూచించారు.ఈ కార్యక్రమంలో మహిళలు గ్రామస్తులు పాల్గొని మొక్కలు నాటారు.

---



## 4 వ వార్డ్ అభివృద్ధికి నిధులు కేటాయించినందుకు కౌన్సిలర్ హర్షం

**4 వ వార్డు కౌన్సిలర్ : నిర్మలా వేణుగోపాల గౌడ్.**

గుమ్మడిదల( మనం న్యూస్ ) జూన్ 19 : గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధి 4 వ వార్డు అభివృద్ధికి నిధులు కేటాయించినందుకు వార్డు కౌన్సిలర్ గోకర నిర్మల వేణుగోపాల గౌడ్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె శుక్రవారం నాడు మాట్లాడుతూ గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని వివిధ వార్డులకు మూడు కోట్ల 13 లక్షల రూపాయల అంచనా వ్యయముతో నిర్మించ తలపెట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలలో భాగంగా 4 వ వార్డుకి నిధులు కేటాయించడం హర్షించదగ్గ విషయమని ఆమె అన్నారు. భవిష్యత్తులో తన వార్డులోని మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు చేయడానికి అహర్నిశలు కృషి చేస్తానని ఆమె తెలిపారు. నిధులు కేటాయించినందుకు పటాన్చెరువు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డికి, మున్సిపల్ చైర్మన్ కుమార్ గౌడ్ కి, గుమ్మడిదల మున్సిపల్ కమిషనర్ దశరథ్ కి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేశారు.

## ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేసమయాలని డీపో గేటు ముందు కార్మికుల ధర్నా



జహీరాబాద్ జూన్ 19 మనం న్యూస్: ఆర్టీసీ సంస్థను తక్షణమే ప్రభుత్వంలో విలీనం చేయాలని కోరుతూ ఆ సంస్థ కార్మికులు జహీరాబాద్ ఆర్టీసీ డిపో ప్రధాన గేటు ముందు ధర్నా నిర్వ హించారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీని ప్రభుత్వం నిలబెట్టు కోవాలని వారు డిమాండు చేశారు. రాష్ట్ర కమిటీ ఇచ్చిన పిలుపు మేరకు వారు శుక్రవారంనాడు మధ్యాహ్నం గొప్ప ధర్మ కార్యక్ర మాన్ని నిర్వహించారు. ఆర్టీసీ సంస్థను ప్రభుత్వంలో విలీనం చేసే తేదీని ప్రకటించాలని వారు కోరారు. కార్మిక శ్రేయస్సే లక్ష్యంగా కార్మికులు ఆత్మ గౌరవంతో బతుకాలంటే ఆర్టీసీని ప్రభుత్వం లో విలీనం చేయడమే ఏకైక మార్గమని, విలీనమే ఎజెండాగా తెలంగాణ జాతీయ మజ్దూర్ యూనియన్ ను స్థాపించి 2019 లో తెలంగాణా లోని 97 డిపోలను కార్మిక చైతన్యయాత్ర పేరిట సందర్శించి ఎలక్షన్స్ వచ్చిన ప్రతిసారి కాంగ్రెస్ పార్టీ మెనిఫెస్టోలో పొందుపర్చేవిధంగా కార్యచరణ రూపొందించి, ప్రతీ డిపోలో సామూహిక నిరాహార దీక్షలు నిర్వహించిన టీజేఎంయూ వ్యవస్థాపక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కావలి హనుమంతు మదిరాజ్ 24-06-2026న ఆర్టీసీ ప్రభుత్వ విలీన తేదీనీ ప్రకటించాలని కోరుతూ అమరణనిరాహారదీక్షకు సిద్దమైనందున ఈ దీక్షకు సంబంధించిన ఫోష్టరును విడుదల చేస్తూ, జహీరాబాద్ ఆర్టీసీ డిపో ప్రధాన గేటు ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి జహీరాబాద్ డిపో కార్యదర్శి గైని నర్సిములు, అద్యక్షులు బి.నరేష్, టీజేఎంయూ నాయకులు శశికుమార్, మోయిన్, యువరాజ్, అహ్మద్,గ్యారేజ్ సెక్రటరీ శ్రావన్, ఎం.ఎస్.రెడ్డి, ఐ.ఎస్.రెడ్డి,తిప్పన్న,సమీ పటేల్,హుగ్గెళ్ళి,రత్నం మరియు కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి రాష్ట్ర ప్రచార కార్యదర్శి జీవన్ కొండాపురం, రీజియన్ కార్యదర్శి అంజాగౌడ్, తదితరులు హాజరయ్యారు.

---

## కట్కూరు గ్రామంలో పోతులూరి శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయం



అక్కన్నపేట,రిపోర్టర్: జూన్ 19 మనం న్యూస్: సిద్దిపేట జిల్లా అక్కన్నపేట మండలం కాట్కూర్ గ్రామంలో శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం రోజున గణపతి పూజ హోమము విగ్రహాలకు జలాభిషేకం కార్యక్రమంలో ఘనంగా నిర్వహించారు వేద పారాయణం యాగశాలలో పూజలు జలాధి వాసనము సామూహిక హోమము యంత్ర సుస్థానాలు సామూహిక కుంకుమార్చన రుద్ర హోమము కళా హోమము యంత్రపుష్పము



తీర్థప్రసాదం వితరణ యాగశాల బలిహరణ శనివారం రోజున యంత్ర స్థాపన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి విగ్రహ ప్రతిష్టాపన ప్రాణ ప్రతిష్ట హోమము మహా పూర్ణ హతి మహా నైవేద్యం, నిర్వహించబడును. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు భైరవ సత్యనారాయణ చారి, బై రోజు వీరయ్య చారి, చిలు పూరి బ్రహ్మచారి, బైరోజు బ్రహ్మచారి, చిలు పూరి రాజమౌళి చారి, కందుకూరి బ్రహ్మచారి బైరోజు లక్ష్మీనారాయణ చారి వడ్లూరి సత్యనారాయణ చారి, బై రోజు శ్రీమతి, చిలుపూరి సువర్ణ, చిలు పూరి శారద ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ కొడముంజ బాలరాజు ఉపసర్పంచ్ వెంకటేష్ రెడ్డి గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు